




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
ఆదివారం 16 నవంబర్ 2025 : పేజీలు 8


# వెన్నులో 'వణుకు'



| ఉమ్మడి జిల్లాలో నమోదైన ఉష్ణోగ్రతలు.. | | | |
|---|---|---|---|
| తేది | వికారాబాద్ | రంగారెడ్డి | మేడ్చల్ |
| 15 | 8.1 | 9.8 | 11.9 |
| 14 | 8.7 | 8.8 | 11.1 |
| 13 | 12.2 | 11.5 | 13.0 |
| 12 | 12.8 | 13.1 | 13.9 |
| 11 | 12.8 | 13.4 | 14.9 |
| 10 | 11.7 | 14.8 | 12.9 |
| 09 | 14.7 | 14.7 | 15.3 |





### ఉమ్మడి జిల్లాలో విసిరిన చలి పంజా..!

### పడిపోయిన ఉష్ణోగ్రతలు, గజగజలాడుతున్న వృద్ధులు, చిన్నారులు

### యాలాలలో అత్యల్పంగా 8.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 15) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా చలి పంజా విసురుతోంది. ఒక్కసారిగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చలి తీవ్రత రెండు మూడు రోజులు నుంచి అధికమవుతుండటంతో తెల్లవారుజామున ఇంటి నుంచి బయటకు రావాలంటే స్వెట్లర్ లేకుండా సాధ్యం కాని పరిస్థితి ఏర్పడింది. శనివారం రాష్ట్రంలోనే వికారాబాద్ జిల్లా తాండూరు పరిధిలోని యాలాలలో 8.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి పరిధిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో 9.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఇండస్ట్రియర్ ఏరియా సబ్‌స్టేషన్ ప్రాంతంలో 11.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. పగటిపూట కూడ ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. మరో వైపు సాయంత్రం 4 గంటల నుంచే చలి ప్రభావం మరింత ఎక్కువవుతుంది. దట్టమైన మంచు

మిగతా 2లో

## వేగవంతంగా 'హైవే' విస్తరణ పనులు

- చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు పరిహారం అందించాం
- రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు, ఆర్టీసి రూ. 2లక్షలు, కేంద్రం ప్రభుత్వానివి రూ. 2 క్షలు ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైదం అందించాం, పరిహారం ఇవ్వాల్సి ఉంది
- రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించిన రూ. 2 లక్షలు, కేంద్రం ప్రకటించిన రూ. 50 వేలు త్వరలో అందించేందుకు చర్యలు
- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



2లో

## పేదల గృహకలలకు కాంగ్రెస్ భరోసా

- తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్, మేజర్ న్యూస్, నవంబర్, 15:** మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మునీరాబాద్, పూడూర్, అత్వెలి గ్రామాల్లో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజల్లో మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,.. "కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాల గృహకలలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తోంది. ఈ పథకం లక్షలాది కుటుంబాలకు ఆశ, ఆత్మవిశ్వాసం, భద్రతను అందించింది," అని తెలిపారు. లబ్ధిదారులు స్పందిస్తూ రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో సొంత ఇల్లు కలగజేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్

మిగతా 2లో

## స్పీకర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ శ్రీనివాస్‌ముదిరాజ్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 15):** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమాకం అయిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలుతెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తుందని ప్రసాద్ కుమార్ లాంటి గొప్ప మనసున్న నాయకులు చాలా అరుదుగా ఉంటారని అన్నారు. తన కష్టాన్ని గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. తనకి ఇచ్చిన బాధ్యతను పదవికి వాణ్ణే తెచ్చేలా ముందుకు సాగుతానని మార్కెట్ అభివృద్ధికీ కృషి చేస్తానని రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్థ. సుధాకర్ రెడ్డి, చామల. రఘుపతి రెడ్డి,ఆర్టిఓ మెంబెర్ జాఫర్, వైస్ చైర్మన్ మల్లేషం, శివయ్య, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల గృహకలలకు కాంగ్రెస్ భరోసా

**మొదటిపేజీ తరువాయి...**
యాదవ్‌లకు జీవితాంతం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, పూడూర్ వార్డ్ ఆఫీసర్ రాజాబాబు, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్, మేడ్చల్%-%గుండ్లపోచంపల్లి%-%ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సాయి పేట శ్రీనివాస్, విగ్నేశ్వర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా 'హైవే' విస్తరణ పనులు

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 15) :**
హైదారాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163) విస్తరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రోడ్డు విస్తరణకు ఎదురైన న్యాయపరమైన అడ్డంకులు తొలగడంతో దాదాపు 46 కిలో మీటర్ల మేర నిలిచిపోయిన రోడ్డు పనులు మళ్లీ వేగం పుంచుకున్నట్లు చెప్పారు. చేవెళ్ల-మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి మూడు రోజుల ముందుగానే హైవే విస్తరణకు అడ్డంకులు తొలిగినట్లు చెప్పారు. ఎన్‌హెచ్ఏఐ అధికారుల సమక్షంలో సేవ్ బనియన్స్ సంస్థకు చెందిన పర్యవరణ వేత్తలతో చర్చలు జరిపినట్లు, 765 చెట్లు కాపాడుతామని, 150 చెట్లు రీ-లొకేట్ చేస్తామని హామి ఇవ్వండంతో పర్యవరణ వేత్తలు కేసు విత్ డ్రా చేసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైవే విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతన్నట్లు తెలిపారు. చేవెళ్ల, మొయినాబాద్ ప్రాంతాల్లో బైపాస్ పనులు ఇప్పటికే కొనసాగుతున్నట్లు, మొయినాబాద్ వద్ద 4.35 కిలో మీటర్ల మేర, చేవెళ్ల వద్ద 6.35 కిలో మీటర్ల మేర బైపాస్ రోడ్ల నిర్మాణం జరుతుందని తెలిపారు. బైపాస్ మధ్యలో అండర్‌పాస్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

**పరిహారం అందించాం..**
చేవెళ్ల-మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందిన విషయం తనను కలిసివేసిందన్నారు. టిప్పర్-ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు పరిహారం అందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5లక్షలు, ఆర్టీసీ తరపున రూ.2 లక్షలు, అలాగే కేంద్ర ప్రభుత్వం తరపున రూ. 2 లక్షలు, మొత్తం 9లక్షలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసికి తరపునా రూ. 7 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 2 లక్షలు త్వరలో అందజేయనున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నట్లు, ప్రస్తుతం వారంతా ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారని, ఇంటి వద్ద రెస్ట్ తీసుకుంటున్నట్లు, గాయం పూర్తిగా మానేంత వరకు మెరుగైన వైద్యం అందేలా వైద్యశాఖను ఆదేశించడం జరిగిందని, వీరందరికి ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గాయపడ్డ వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 2 లక్షలు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 50 వేల రూపాయలను త్వరలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# అంకితభావంతో పనిచేయాలి




- పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 10 డాక్టర్ ఫోస్టులు భర్తీ
- నియామక పత్రాలను అందించిన డీఎంహెచ్‌వో లలితాదేవి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 15) :**
ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి అన్నారు. నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఎనమిది మెడికల్ ఆఫీసర్ పోస్టులను వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేశారు. జిల్లా వైద్యాధికారి లలితాదేవి అభ్యర్థులకు శనివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా విధుల్లోకి చేరిన వైద్యులు సేవా భావంతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రతి రోజు విధులకు విధిగా హాజరు కావాలని తెలిపారు. అంకిత భావంతో పనిచేసి యుపీహెచ్‌సీలకు మంచి పేరు తీసుకు రావాలని, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ శఫియోద్దీన్, సూపరిండెంట్ ఈశ్వర్, డీపీవో ఎన్‌హెచ్‌ఎం అక్రమ్, మాస్ మీడియా అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

| నియామక పత్రాలు అందుకున్న మెడికల్ ఆఫీసర్లు వీరే | |
|---|---|
| యుపిహెచ్‌సి | డాక్టర్ పేరు |
| మీర్‌పేట్ | ఎండి రజియోద్దీన్ |
| శివరాంపల్లికి | టి. నికిల్ స్మృతి |
| సరూర్‌నగర్ | నూర్జహాన్ హీనా జహాన్ |
| హసన్ నగర్ | ఎస్. మాలవ్య |
| నందనవనం | బి. మానస కుమారి |
| జల్‌పల్లి | కె. మాధవి |
| షాద్‌నగర్ | షాహీన్ బేగం |
| మైలార్‌దేవ్‌పల్లి | బి. సాయినాథ్‌రెడ్డి |
| బండ్లగూడ జాగీర్ | రఫీక్ శరీఫ్ |
| అబ్దుల్లాపూర్‌మెట్ | కె. ఉదయ్ కరిణ్ రెడ్డి |





# వెన్నులో 'వణుకు'

**మొదటిపేజీ తరువాయి...**
దుప్పటిప్పుకుంటుంది. చలిగాలులకు తోడు మంచు విపరీతంగా కురరుస్తుండటంతో ఉదయం 9 గంటలైె ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. పొగమంచు వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో వెన్నులో వణుకు పుట్టిస్తున్న చలి తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు మంటలు వేసుకుని కాపుకుంటున్నారు. వ్యవసాయదారులు ఉదయాన్నే పొలానికి వెళ్లాలంటే జంకుతున్నారు. ఎండ వచ్చి చలి తీవ్రత తగ్గాకే వెళుతున్నారు.

**చలితో జర జాగ్రత్త..!**
చలి తీవ్రత ఫ్లూ జ్వరాలు, న్యూమోనియా, అస్తమా, చర్మ సంబంధిత సమస్యలు ఎక్కువగా వేధిస్తుంటాయి. ముఖ్యంగా 60 ఏళ్లకు పైన వయస్సునవారు, చిన్నారులు, రోగ నిరోధకశక్తి తక్కువగా ఉండే వారికి ముప్పు ఎక్కువగా ఉంటుంది. పెద్దలకు గుండెపోటు రిస్క్ ఎక్కువగా ఉంటుందని, వీరితో పాటు అవయవ మార్పిడి తరహా చికిత్సతలు చేయించుకున్నవారు జాగ్రత్తగా మసలుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గుండె జబ్బులు, అస్తమా బాధితులూ తగిన రక్షణ చర్యలు తీసుకవాలని చెబుతున్నారు. ప్రధానంగా వాతావరణంలో తేమ తగ్గిపోవడం వల్ల చర్మ పొడిబాతుంది. మాయిశ్చరైజింగ్, గ్లిజరిన్ వంటి వాటితో ఈ సమస్యను అధిగమించవచ్చు. మధుమేహం ఉన్నవారి చర్మంపై పుండ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. కనుక పొడి బారకుండా వారు చర్యలు తీసుకోవాలి. గోరువెచ్చని నీటితోనే స్నానం చేయడం.. చల్లని నీటికి దూరంగా ఉండాలి. వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలి. చలికాలంలో నమోదయ్యే మరణాల్లో గుండె, ఊపిరితిత్తుల బాధితులే ఎక్కువగా ఉంటున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఎండ వచ్చిన తర్వాత వాకింగ్, జాగింగ్ చేస్తే బాగుంటుందని సూచిస్తున్నారు. కీళ్ల సంబంధిత సమస్యలు చూడా ఈ కాలంలో తీవ్రం అవుతుంటాయి. అవసరం అనిపిస్తే రూమ్ హీటర్ల సహాయంతో గది అతి శీతల వాతావరణం లేకుండా చూసుకోవచ్చు. ప్రధానంగా చల్లటి వాతావరణం వల్ల రక్తనాళాలు కుచించుకుపోవడంతో గుండెపోటు, పక్షవాతం వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఏ సమస్య వచ్చినా సొంత వైద్యం కాకుండా.. తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకు నడుచుకోవాలి.

# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి...

## – గ్రామ పంచాయతికి సహకరించాలి
## – పంచాయతి కార్యదర్శి లాలప్ప

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 15): ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ పంచాయతికి సహకరించాలని పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యదర్శి లాలప్ప అన్నారు. గత మూడు రోజుల నుండి శనివారం నాటి వరకు సుమారు రూ.85వేలు ఇంటి ట్యాక్స్‌లు వసూళ్ళు చేయడం జరిగిందన్నారు. పెద్దేముల్ గ్రామ పంచాయతిలో 1360 గృహలు, 60 వరకు ట్రేడ్ లైసెన్స్ దుకాణాలు ఉన్నాయని, ఏటా రూ.5.5 లక్షల వరకు టార్గెట్ ఉందని, కాగ ప్రతి ఏటా సుమారు రూ.3.5లక్షలు ఇంటి ట్యాక్స్‌లు వసూళ్లు దాటడం లేదన్నారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరి గ్రామ పంచాయతికి సహకరించి పూర్తి స్థాయిల్లో ఇంటి వసూళ్లు అయ్యోల చుడాలని కార్యదర్శి గ్రామ ప్రజలను కోరారు. డిసేంబర్ 31 వరకు ఇంటి ట్యాక్స్‌లు 100శాతం పూర్తిగ కట్టెల చుడాలన్నారు .ఇప్పటి వరకు రూ.85లక్షల వసూళ్లు అయ్యాయన్నారు. అధికారులు ఇండ్ల వద్దకు రాకుండా గ్రామ ప్రజలు గ్రామ పంచాయతి కార్యాలయంకు వచ్చి ఇంటి ట్యాక్స్‌లు కట్టెల సహకరించాలన్నారు. ముఖ్యంగా ట్రేడ్ దుఖాణాల యజమానులు కొంత మంది ప్రతి సంవత్సం లైసెన్సలను రినివల్ చేయడం లేదని, తప్పకుండా ప్రతి ఒక్కరు



ట్రైడ్ లైసెన్స్‌లను రినివల్ సకాలంలో చేసుకోవాలని కోరారు. ఇప్పటికే కొంత మంది ట్రైడ్ లేసెన్స్ దుకాణాలను నోటీసులు కూడ ఇవ్వడం జరిగిందన్నారు. వారు సకాలంలో చెల్లించక పోతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పంచాయతి కార్యదర్శి లాలప్పతో పాటు నర్సిరెడ్డి, పంచాయతి సిబ్బంది ఉన్నారు.

## ఎన్ఎస్ఎస్ జాతీయ స్థాయి సాహస శిబిరానికి విద్యార్థి ఎంపిక



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 15): కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ.ఏ. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి సికిందర్ ఈ నెల 18 నుంచి 27 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగే ఎన్ఎస్‌స్ జాతీయ స్థాయి సాహస శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా.బీ.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భారత యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, అటల్ బీహారీ వాజ్‌పేయి పర్వతారోహణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సాహస శిబిరానికి కళాశాలకు చెందిన విద్యార్థి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శిబిరంలో ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్, రాపెల్లింగ్, వాటర్ స్పోర్ట్స్, యోగా, శారీరక శిక్షణ, సాంస్కృతిక, పర్యావరణంపై అవగాహన లాంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, సామాజిక వికాసం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందేందుకు దోహదపడతాయన్నారు. విద్యార్థి సికిందర్‌ను ప్రిన్సిపాల్ డా.బీ.శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానమ్, ఐక్యూఏసీ సమన్వయకర్త టి.రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.ఇ.సోమ్లా, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## పిర్‌సిని వెంటనే అమలు చెయ్యాలి

★ సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు నివ్వాలి
★ టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాములు




దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు వెంటనే గ్రాటివిటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు గత మూడు నుంచి నాలుగు సంవత్సరాల వరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కొందరు ఆవేదనతో మరణిస్తున్నారని, కొందరు ఇండ్ల నుండి పారిపోయే పరిస్థితి ఏర్పడిందని, అదేవిధంగా సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు గాని, డిఏ బకాయిలు గాని జిపిఎఫ్ బకాయిలు గాని తదితర వాటన్నింటినీ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్స్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకరి కోసం అందరం అందరికోసం ఒకరం అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఎఫ్డబ్ల్యూఎఫ్ లో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ సందర్భంగా దోమ మండలం లో గల వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమ మండలంలో యు టి ఎఫ్ కు మంచి ఆదరణ లభించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వసురాం ప్రధాన కార్యదర్శి జంగయ్య, జిల్లా కార్యదర్శి ముత్యప్ప ,మండల నాయకులు మల్లయ్య, బి.రాములు, కే.రాములు, పాండురంగ చారి, మల్లేష్ పాల్గొన్నారు.

## బొంపల్లి పాఠశాలకు టీవీని అందజేసిన బోయిని చంద్రశేఖర్



దోమ,మేజర్ న్యూస్ (నవంబర్ 15): ప్రాథమిక పాఠశాల బొంపల్లి లో ప్రధానో పాధ్యా యులు షఫీ నిర్వహించిన కార్యక్రమం లో గ్రామానికి చెందిన బోయిని చంద్రశేఖర్ స్మార్ట్ టీవీ ని దోమ మండల విద్యాధికారి ఇ.వెంకట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు అవసరం నిమిత్తం డిజిటల్ బోధనకు టీవీ ఎంతగానో అవసరపడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ ఆగిరాల యాదవ రెడ్డి , మార్కెట్ కమిటి డైరెక్టర్ శాంత కుమార్, పాఠశాల చైర్మన్ నసీమ బేగం, గ్రామ కార్యదర్శి మీనా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజి ఎంపీటీసీ రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతి రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,బంగ్లా యాదయ్య గౌడ్, భాసీర్, వెంకట్ రెడ్డి, మహేష్, బాలరాజ్, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ పాఠశాలలో భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినని పురస్కరించుకుని బాలల దినోత్సవం ను పాఠశాలలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థుల పాల్గొని ఉపాధ్యాయులుగా పాల్గొనడం జరిగింది.పాఠశాల ప్రదానోపాధ్యాయులుగా హారిక, విద్యాశాఖమంత్రిగాకె . అనిత, జిల్లా కలెక్టర్‌గా శివనిక, జిల్లా విద్యాధికారిగా జె. నికిత, మండల విద్యాధికారిగా పి. నందిని, తాసిల్దార్ గా డి .అఖిల,ఏ పి పి సి చెర్మాన్ ఏ .అంబికా తదితరులు తమ కర్తవ్యాలను నిర్వర్తించారు. వీరందరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ అభినందించారు. లాల్య నాయక్ మాట్లాడుతూ మీరందరు భవిషత్ లో ఇలాగే ఉన్నత స్థానం లో ఉండాలని కోరుకుంటున్న అన్నారు. విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయి కి ఎదగాలి అంటే అందరూ చదువుకోవాల్సిన అవసరం ఉంది నేటి సమాజం లో యువకులు అందరూ చేడు వ్యసనాలకు అలవాటు పడుతుంద్రు కావున వాటికి విద్యార్థులందరు దూరంగా ఉండాలన్నారు. దేశ భవిష్యత్తు అంత తరగతి గదిలో నేర్చుకున్న విద్య ద్వారా మన దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకోపోవచ్చు అని విద్యార్థులందరు మంచి గా చదువుకోవలన్నారు.

## మెట్టుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కాంప్లెక్స్ కిష్టాపూర్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యా నాయక్ అన్నారు. శనివారం ఉదయం దోమ మండలపరిధిలో ని మెట్టుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో వారి సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల వర్క్ షీట్స్, మరియు పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాకేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 15): స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు స్వపరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక రోజున, విద్యార్థినులే అధ్యాపకులు గా ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టి, పాఠశాల నిర్వహణ బోధన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థినులు టీచర్లుగా మారి, జూనియర్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల పాఠాలను బోధించారు. ఈ అనుభవం వారికి అధికార బాధ్యత, క్రమశిక్షణ, సమయపాలన గురించి అవగాహన కల్పించింది. విద్యార్థిని జాహ్నవి ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించి, పాఠశాలలోని అన్ని కార్యకలాపాలను పర్యవేక్షించగా ఉపాధ్యాయురాలుగా మామిండ్ల శివాని, కీర్తన, నవనీత, సిరి, దివ్య , ఇంద్రజ, కీర్తి, భార్గవి, భవ్య శ్రీ, మల్లేశ్వరి, ఇందు, అప్స , మాధవి, దీక్ష తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో విద్యార్థినులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఈ దినోత్సవం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినుల నైపుణ్యాన్ని అభినందించారు. ఉపాధ్యాయురాలుగా పాఠాలు బోధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థినులు కూడా తమకు లభించిన ఈ అద్భుతమైన అనుభవంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అన్ని రకాల అత్యవసర మందులు నిల్వ ఉంచుకోవాలి

★ ధారూర్ జాతరలోని మెడికల్ క్యాంప్‌ను తనిఖీ చేసిన డిఎం ఎచ్ఓ డా. డి. స్వర్ణ కుమారి



వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 15): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణ కుమారి దారుర్ జాతరలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపులో ప్రతిరోజు మూడు షిఫ్టులలో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, అన్ని రకాల అత్యవసర మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. క్యాంపులో నేడు 128 మందికి అవుట్ పేషెంట్ చికిత్సలు అందించామని గత నాలుగు రోజుల నుండి క్యాంప్ లో సిబ్బంది మూడు షిఫ్టుల బాటు అందుబాటులో ఉన్నారని, గత నాలుగు రోజుల నుండి 828 మందికి అవసరమైన చికిత్సలు అందించామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో అవసరమైతే వెంటనే తరలించడానికి అంబులెన్సులను కూడా సిద్ధంగా ఉంచామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు డిప్యూటీ డిఎం ఎచ్ఓ డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ బుచ్చిబాబు, డిప్యూటీ డెమో శ్రీనివాసులు మరియు అమీర్ ఉన్నారు.



# బ్రాహ్మణులకు స్వయంపాక దానం....

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 15) ః కార్తీక దీప దానం కార్యక్రమంలో భాగంగా అరుణాల చల శివ సేవా సత్సంగ్ వారు మణికొండ మున్సిపల్‌లోని 100 మంది బ్రహ్మణులకు స్వయంపాక దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్‌లో మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ కు అరుణాచల సేవ సత్సంగ్ చేసున్న కృషి ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కవిత లేని లోటు... బీఆర్‌ఎస్ ఓటమి

- ఆడబిడ్డ కన్నీళ్లు పెట్టుకుంటే మంచిది కాదు
- జాగృతి జనంబాటతో ప్రజల వద్దకు
- 20న షాద్‌నగర్‌కు జాగృతి అధ్యక్షురాలు
- తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీనివాస్





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (వనంబరు 15): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు తెలపకపోవడంతోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఓటమి పాలు కావాల్సి వచ్చిందని తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీను అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో తెలంగాణ జాగృతి షాద్‌నగర్ ఇంచార్జి సీమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగింటి ఆడబిడ్డ కన్నీళ్లు పెట్టుకుంటే ఆ కుటుంబానికి అంత మంచిది కాదని ఈ విషయం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తేలిపోయిందన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయరూపం దాల్చిందని, బీసిల తరపున 42 శాతం రిజర్వేషన్ల సాధనన విషయంలో జాగృతి అధ్యక్షురాలు పోరాటం చేస్తూ బీసిల ఆశాజ్యోతిగా నిలుస్తుందన్నారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన బెట్టి అదికార దర్పాన్ని ప్రదర్శిస్తున్నాయే తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవలసిన కార్యాచరణ గురించి జాగృతి అధ్యక్షురాలు రాష్ట్ర వ్యాప్తంగా జాగృతి జనంబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అక్టోబర్ 25న ప్రారంభమైన జనంబాట కార్యక్రమం వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతుందన్నారు. ఈ నెల 20 న రంగారెడ్డి జిల్లా శేరిలింగం పల్లి నుండి ప్రారంభమయ్యే జాగృతి జనంబాట చేవెళ్ల, షాద్‌నగర్, మహేశ్వరం, ఇబ్రాహింపట్నం మీదుగా ఎల్‌బినగర్ నియోజకవర్గం వరకు కొనసాగుతుందన్నారు. 21న ఎల్‌బినగర్ నియోజకవర్గంలోని మీర్‌పేటలో జిల్లా పర్యటన అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపోందించే విషయంలో వివిధ వర్గాలకు చెందిన నాయకులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తారన్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలు కవితకు తెలంగాణ ప్రజల ఆశిస్సులు నిండుగా ఉన్నాయన్నారు. దీని కారణంగానే తెలంగాణ జాగృతికి ప్రజాదరణ లబించిందన్నారు. జాగృతి ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి , వారు ఆశించిన విదంగా ఫలితాలు వచ్చేవిగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బీసి ఉద్యమానికి ప్రాణం పోసిందే జాగృతి అధ్యక్షురాలు కవిత అని తెలిపారు. తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ జాగృతి జనంబాట కార్యక్రమం తెలంగాణ ఆత్మగౌరవం కాపాడుకోవడంతో పాటుగా సామాజిక తెలంగాణ సాదన, ప్రజా సమస్యలే ఏజెండాగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వాలు మారినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాజకీయ నాయకులు విలాసాలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కొందరు జాగృతి అధ్యక్షురాలు కవితను అవమాన పరిచిన దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మార్చి డ్రామాలు చేశారే గాని తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ నెల 20 న జాగృతి జనంబాట కార్యక్రమం షాద్‌నగర్ పట్టణానికి చేరుకుంటుందని, అక్కడ నుండి కొత్తూరు మండలంలోని జేపి దర్గాలో ప్రార్థన కార్యక్రమంలో కవిత పాల్గొంటారని తెలిపారు. అనంతరం కేశంపేట మండలంలోని ట్రిబుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులను కలిసి మహేశ్వరం నియోజకవర్గంలోనికి జాగృతి జనంబాట వెలుతుందన్నారు. ఇందుకు సంబందించిన గోడ పత్రికను జాగృతి నాయకులు విడుదల చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి ముస్లిం మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తఫా, జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీ అభిషేక్ రెడ్డి, బాలాజీ, ఉదయ్, బాబురావ్, నిఖిల్, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

★విద్యుత్ వినియోగదారుల సమస్యలపై బస్తీబాట కార్యక్రమంలో టిజిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 15):విద్యుత్ వినియోగంలో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామని టిజిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్, కమర్షియల్ సి చక్రపాణి అన్నారు. ఈ మేరకు శనివారం విద్యుత్ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన బస్తి బాట కార్యక్రమంలో భాగంగా పహాడీ షరీఫ్ ప్రాంతం, రాజీవ్ గాంధీ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా విద్యుత్ డైరెక్టర్ చక్రపాణి మాట్లాడుతూ. విద్యుత్ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్ఫార్మర్లతోపాటు విద్యుత్ లైన్లు, స్తంభాలు, వైర్లు, లో వోల్టేజ్ సమస్యలు ఎక్కడున్నా తక్షణమే గుర్తించి మరమ్మత్తులు చేపట్టామని, పహాడీ షరీఫ్ లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను, నేరుగా క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే ఈ బస్తీబాట కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్, కందుకూర్ డిఈ గోపాలకృష్ణ, మామిడిపల్లి ఏడిఈ శంకర్, పహాడి షరీఫ్ ఏఈ సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారులు చేపల పెంపకంతో లబ్దిని పొందాలి

– ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): మత్స్యకారులు చేపల పెంపకంతో ఆర్థికంగా లబ్దిని పొందాలని కేశంపేట ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లి పెద్దచెరువులో శనివారం మత్స్యకారులు, స్థానిక నాయకులతో కలిసి చేపపిల్లలను వదిలారు. ప్రస్తుతం మార్కెట్‌లో చేపలకు మంచి గిరాకి ఉందని, మత్స్యకారులు చేపలను జాగ్రత్తగా పెంచి మంచి లాభాలను ఆర్జించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి స్వరూప్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు పల్లె బాలీశ్వర్, కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్, గ్రామస్తులు వెంకటయ్య, సత్తయ్య, ఏర్పుల లింగం, పాపయ్య, మల్లేష్‌గౌడ్, సూరం శేఖర్, ఉదయ్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, అంజనేయులు, శ్రీకాంత్, కృష్ణ, మత్స్యకారులు పాల్గొన్నారు.

కొత్తపేటలో

మండల పరిధిలోని కొత్తపేట పెద్దచెరువులో శనివారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి జగదీశ్వర్ మత్స్యకారులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు ఏసుదాసు, అంబేద్కర్, యాదగిరి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కాడమోని జంగయ్య, మత్స్యకారులు పాల్గొన్నారు.

# రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోవద్దు

## ముద్విన్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోకుండ రాష్ట్ర ప్రభుత్వం సింగిల్‌విండో ద్వారా ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాము పండించిన ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కడ్తాల్, ఆమనగల్లు మండలాల సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్త కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు కడ్తాల్ మండలం ముద్విన్‌లో సింగిల్‌విండో ద్వారా ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఏఎమ్‌సి చైర్మన్ యాట గీత, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ డి. సత్యంలతో కలిసి గంప వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు మద్దతు ధర 2369 రూపాయలు చెల్లిస్తున్నదని. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులు విక్రయానికి తెచ్చే ధాన్యంలో తేమశాతం తక్కువగా వుండేలా చూసుకోవాలని తేమశాతం తక్కువ ఉంటేనే గిట్టుబాటు ధర లభ్యమవుతుందని తెలిపారు. వరి ధాన్యం తీసుకువచ్చే రైతుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని రైతులు ఎవరు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సింగిల్‌విండో చైర్మన్ కోరారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని గంప వెంకటేష్ గుప్త కోరారు. ఈ కార్యక్రమంలో కర్కల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి పాత్తావ త్ లచ్చిరాంనాయక్, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, చేగూరి వెంకటేష్, బేరి వెంకటయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బిక్య నాయక్, శ్రీనివాస్, గోపాల్, మహేష్ యాదవ్, సురేందర్ రెడ్డి, రాజు, పొట్టి శ్రీను, మహేష్, ముత్యాలు, గోపాల్, జంగిలయ్య, జంగయ్య యాదవ్, సతీష్, ప్రశాంత్, పవన్, నరసింహ, గోపాల్, సింగల్ విండో సీఈవో దేవేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన సుమలత



ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్ 15) . మండల పరిషత్ నూతన సూపర్డెంట్ గా ఆర్. సుమలత బాధ్యతలు స్వీకరించారు. డివై, ఇ ఇ, పి ఆర్, డిప్యూటీ సబ్ డివిజన్,కొత్తూరు పంచాయతీరాజ్ డివిజన్ లో విధులు నిర్వహిస్తున్న సుమలత ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయానికి నూతన సూపర్డెంట్ గా నియమితులై కార్యాలయంలో శనివారం ఎంపీడీవో కుసుమ మాధురి సమక్షంలో సుమలత బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెకు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

# కలెక్టరేట్‌లో భగవాన్ బిర్సా ముండ 150వ జయంతి వేడుకలు...

### వీసీ ద్వారా ప్రధాని మోడీ సందేశాన్ని వీక్షించిన జిల్లా అధికారులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 15):భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి పురస్కరించుకొని
దేశ ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రం దేదియపడ, నర్మదా జిల్లా నుండి గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపేంద్ర పటేల్ తో కలిసి జెన్జాతీయ గౌరవ్ వర్ష్ పక్వాడ నవంబర్ 1 నుండి 15 నుండి పక్షం రోజులు నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ ద్వారా ప్రధాన మంత్రి సందేశాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీఎంహెచ్ఓ డి .స్వర్ణకుమారి, బీసీడీఓ మాధవరెడ్డి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు , గిరిజన సంక్షేమ అధికారులు విద్యార్థులు వీక్షించారు. జెన్జాతీయ గౌరవ్ వర్ష్ పక్వాడ
ముఖ్య ఉద్దేశం దేశంలోని అట్టడుగున ఉన్న గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చెందే దిశగా పనిచేస్తుంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి వికారాబాద్ జిల్లాలో 13 మండలాల్లోని 31 గిరిజన గ్రామాలను గుర్తించడం జరిగింది. ప్రతి గ్రామానికి 2 కోట్ల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ఇట్టి నిధులను ఉపయోగిస్తారు.





# లోక్ అదాలత్‌లో దశాబ్దాల కేసులకు ముగింపు - ప్రజలకు చేరువైన న్యాయం

### "1977 నుంచి పెండింగ్ లోక్ అదాలత్‌లో చరిత్రాత్మక రాజీ" : జస్టిస్ కె. లక్ష్మణ్







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 15): జిల్లా న్యాయ సేవల అథారిటీ ఆధ్వర్యంలో శనివారం కుషాయిగూడలోని మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా న్యాయస్థానాల భవన సముదాయంలో ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి హైకోర్టు న్యాయ సేవల కమిటీ చైర్మన్ %a% మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్, జస్టిస్ కె. లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

దశాబ్దాల తగాదాకు లోక్ అదాలత్‌లో ముగింపు:

ఈ సందర్భంగా జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ,... 1977 నుండి పెండింగ్‌లో ఉన్న కుటుంబ తగాదా కేసు పరస్పర రాజీతో లోక్ అదాలత్‌లోనే పరిష్కారమవడం చరిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించిన జడ్జిమెంట్ అవార్డు తన చేతుల మీదుగా అందించడం ప్రత్యేక అనుభూతి కలిగించిందని తెలిపారు.

కక్షిదారులు పరస్పర రాజీకి రావడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గడమే కాకుండా, కోర్టు ఖర్చులు కూడా తగ్గి, తక్షణ న్యాయం అందుతోందని ఆయన సూచించారు. ప్రజలకు శాంతియుత పరిష్కారం అందించడంలో లోక్ అదాలత్‌ల పాత్ర ఎంతో కీలకమని జస్టిస్ లక్ష్మణ్ వివరించారు.

న్యాయవ్యవస్థలో ఆధునిక సాంకేతికత వినియోగం వేగంగా పెరుగుతోందని, ఈ%-%కోర్టులు, లైవ్ స్ట్రీమింగ్స్, తీర్పులను 18 భాషల్లో వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేయడం వంటి చర్యలు న్యాయం మరింత పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాయని జస్టిస్ లక్ష్మణ్ చెప్పారు.

"ఖర్చు లేకుండా త్వరిత న్యాయం" %-% కలెక్టర్ మను చౌదరి:

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ,.. లోక్ అదాలత్ వేదికగా ఇరువర్గాలు పరస్పర రాజీతో ముందుకు వస్తే సమస్యలకు త్వరిత పరిష్కారం లభిస్తుందని, అదనపు ఖర్చులేమీ ఉండవని తెలిపారు. కక్షిదారులు నేరుగా తమ సమస్యలను చెప్పుకోవడానికి ఇది ఎంతో సరైన వేదిక అని చెప్పారు. ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలు ఈ సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎస్.ఎన్. శ్రీదేవి, ఇతర జడ్జిలు,మల్కాజిగిరి డీసీపీ పద్మజా రెడ్డి, బాలానగర్ డీసీపీ సురేష్, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రవీందర్, ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు ఒకటి నిజమైన సంపద..

### - విద్యార్థులకు నేను తోడుగా ఉంటా - చదువుల్లో క్రీడల్లో రాణించండి

### - కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 15): ఓ దీపం గదికి వెలుగునిస్తుంది ... కానీ చదువుల దీపం ఓ కుటుంబాన్ని రూపు రేఖలు మార్చేస్తుంది ... చదువు ఒకటి నిజమైన సంపదని పెద్దేముల్ మండల కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల మంబాపూర్ ఉన్నత పాఠశాలల్లో రాష్ట్ర స్థాయి కబడి ఆటల్లో ప్రతిభ కనబరిచిని విద్యార్థులను ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడ ప్రభుత్వం అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. మంబాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆటల్లో రాష్ట్ర స్థాయిల్లో గుర్తింపు తేవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడలు, చదువుల్లో విద్యార్థులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.అన్నింటి కన్న చదువు ఒక్కటి నిజమైన సంపదని గుర్తు చేశారు. దానిని ఎవరు దొంగలించకపోలేరన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే మరో తోటి విద్యార్థులు కూడ అదే మార్గంలో ఒకసాగుతారన్నారు. మండల, జిల్లా స్థాయిల్లో




అద్భుత ప్రదర్శన కనబరిచిన గోవర్ధన్ రాష్ట్ర సాయి పోటీల్లో పాల్గొనడం పాఠశాలకు గర్వకారణమని నారాయణరెడ్డి తెలియచేశారు. ఈ నెల 8,9,10 తేదిలల్లో భద్రాద్రి కొత్త గూడేం జిల్లాలో జరిగిన 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలల్లో గోవర్ధన్ మెడల్స్ సంపాదించడం ఎంతో సంతోష మన్నారు.విద్యార్థి కృషి, క్రమ శిక్షణ క్రీడల పట్ల అంకితభావం ఇతర విద్యార్థులకు స్ఫూర్తి దాయకమని ఫిజికల్ డైరక్టర్ ఆర్ కిష్టయ్య పెర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోను పాల్గోనే విదంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పీఈటీ ఆర్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్ ,ఉపాధ్యాయులు ఆనంద, మోహన్, సుదాకర్, ఆశోక్, ఆంజనేయులు, శ్రీనివాస్, శేఖర్, విజయలక్ష్మీ, స్వరూప, నిర్మల,సంగీత, ఎం. నిర్మల, యాదమ్మ, మమత, సల్మాఅంజుమ్, నాజిమబేగం మరియు గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

# నేడు హైదరాబాద్‌లో బీసీల న్యాయ సాధన దీక్ష

### - ఇందిరా పార్క్ దగ్గర దీక్ష -బీసీ నేత రాజ్ కుమార్ వెల్లడి



తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 15): హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ దగ్గర నేడు ఆదివారం నాడు బీసీ ల న్యాయ సాధన దీక్ష జరుగుతుంది అని బీసీ సంఘం జాతీయ కార్య వర్గ సభ్యులు కందు కూరి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇందిరా పార్క్ దగ్గర గల ధర్నా చౌక్ లో ఉదయం పదిన్నర గంటలకు దీక్ష ప్రారంభం అవుతుంది అని అన్నారు.ఈ న్యాయ సాధన దీక్ష లో జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణ య్య తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లాల నేతలు పాల్గొంటారు అని రాజ్ కుమార్ పేర్కొన్నారు. బీసీ లకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగ లలో 42శా తం రిజర్వేషన్ లు కల్పించాలి అని దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా నుండి కూడా పెద్ద సంఖ్యలో లో బీసీ లు తరలి రావాలి అని రాజ్ కుమార్ కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి..



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 15) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణ పనులు ఎలా సాగుతున్నాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింలు గౌడ్, శివయ్య గౌడ్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..




కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 15)కుల్కచర్ల మండలం పరిధిలోని రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని మాట్లాడుతూ.. విద్యార్థులు వారికి అప్పగించిన తరగతి గదులను ఎంతో చక్కగా నిర్వహించారని విద్యార్థులను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరుణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వరలక్ష్మి, అంగన్వాడి టీచర్ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సహృదయాన్ని చాటుకున్న ప్రేమ్‌కుమార్‌గౌడ్ -టెన్త్ క్లాస్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు

కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి చెందిన కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 16 మంది నిరుపేద విద్యార్థుల వార్షిక పరీక్ష ఫీజు చెల్లించి తన సహృదయాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఊరికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. 16 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు ప్రేమ్‌కుమార్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రధర్, గ్రామ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, పల్లె అశోక్, నర్సింహ్మా, ధశరథ్, సత్యంగౌడ్, ఉదయ్‌గౌడ్, శ్రీశైలం, ఆసీఫ్, మాధవ్, సురేష్, వంశీ, రఘు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుంది

- నందిగామలో ఘనంగా శివరామాంజనేయస్వామి దేవాలయ 6వ వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథులుగా హాజరైన జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నందిగామ మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డిలు
- స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్య అతిథులు



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని రంగారెడ్డి జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నందిగామ మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డిలు అన్నారు. దైవచింతన, ఆధ్యాత్మికత పెంపుకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. నందిగామ మండల కేంద్రంలోని శివరామాంజనేయస్వామి దేవాలయ 6వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి, జిల్లెల బాల్‌రెడ్డి, శేఖర్ దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. అంతకుముందు హోమం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించగా జడ్‌పి మాజీ వస్ చైర్మన్ , మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, నాయకులు చాకలి నర్సింహ్మా, ఎదిరే శ్రీకాంత్,, కృష్ణ, సత్తిరెడ్డి, బంటారపు జంగయ్య, బలిజ లింగం, రాంరెడ్డి, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలి

- కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం
- శ్రీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరైన సబితా ఇంద్రారెడ్డి,చల్లా నర్సింహ్మారెడ్డి,కెఎల్ఆర్, వీరేందర్‌గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు15): ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలి మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కారన్‌కోట్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా కను విందు చేసిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహోత్సవాలో భాగంగా మూడువ రోజు స్వామి వారి తిరు కళ్యాణ జరిగింది. అర్చకులు వేద పండితులు ఉత్సవ మూర్తులకు దివ్య మనోహరంగా అలంకరించి కళ్యాణోత్సవ సేవను వేద పండితులు మంత్రోచ్చరణల నడుమ కళ్యాణ జరిపించారు. నిర్వహించారు. ఈ కళ్యాణమహోత్సవంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, తూళ్ల వీరేందర్‌గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు ఆలయ ధర్మకర్తలు అనంతరం స్వామివారి





తీర్థప్రసాదాలతో పాటు శాలువా మెమెంటోలతో సత్కరించిన ఆలయ అర్చకులు, నిర్వాహకులు. ఈకార్ర్యమంలో ప్రధాన కార్యదర్శి అవుల అశోక్ ,ఉపాధ్యాక్షులు కడల బాస్కర్,కోశాధికారి బస్వ యాదయ్య, సంయుక్త కార్యదర్శి ఇలిటం బిక్షపతి ,చాకలి చెన్నయ్య,కమ్మరి బుచ్చిబాబు,పెంటల వెంకటేశ్,చంద్రమెహన్,గ్రామస్తులు శ్రీశైలం గౌడ్,అనంతయ్యగౌడ్, మదరమోని అంజయ్య ముదిరాజ్, నంధీశ్వర్,అవుల యాదయ్య,నర్సింగ్ పటేల్, మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట, మేజర్ న్యూస్ (నవంబర్ 15) బండ్ల గూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ శాంతి నగర్ కాలనీ ప్రసన్నాం జనేయ స్వామి దేవా లయం ప్రాం గణంలో లక్ష్మి గణపతి రామ లింగేశ్వర స్వామి దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్టాపన కార్య క్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మానసిక ఒత్తిడి ప్రశాంతత కొరకు ఆధ్యాత్మిక చింతన ప్రస్తుతం ఎంతో అవసరమని వ్యాఖ్యానించారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సంతోష్ రాజ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, పి ఏ సి ఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్, షాపురం టింకు రెడ్డి, సంతోష్ ముదిరాజ్ రవికాంత్ రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ద్వారాపెండింగ్ కేసుల పరిష్కారం జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబరు15)లోక్ అదాలత్ ల ద్వారా పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా క్రిమినల్, సివిల్ కేసులు మొత్తం 82 కేసులు ఇరువురు కక్షిదారులు రాజీ కుదుర్చుకొని పరిష్కరించుకున్నట్లు చెప్పారు, ఈ సందర్భంగా జడ్జి కాటం స్వరూప మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులు, పెండింగ్ కేసులను లోక్ అదాలత్ లలో పరిష్కరించుకోవాలని కోరారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బదులు ఒకేసారి లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకుంటే సమయం, డబ్బు వృథా కాకుండా పోతుందని తెలిపారు. లోక్ అదాలత్ ల గూర్చి పోలీసులు, న్యాయవాదులు కక్షీదారులకు వివరించి రాజీ పడేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండే కార్ యాదిలాల్, పీపీ కార్తీక్,ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చోహన్, ఎస్సై వెంకటేష్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు రామకృష్ణ ,శ్రీనివాస్, శిరీష్, శేఖర్, కృష్ణ , మల్లేష్, గణేష్ ,సంతోష్, సర్దార్ ,శివశంకర్, కోర్టు సిబ్బంది మురళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల న్యూస్ గ్రూప్ తరపున చిన్నారులకు ఆర్థికసాయం

-రూ.4లక్షల2వేల100 ఆర్థిక సాయం అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 15)ః రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ స్టేజీ వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి బందెప్పా, లక్ష్మి దంపతులిద్దరు ప్రాణాలు కోల్పోవడంతో అనాథలైన శివలీల, భవానిలకు సహాయ సహకారాలు అందించాలని చేవెళ్ల న్యూస్ గ్రూప్ వేదికగా పిలుపునివ్వడంతో దాతలు తమవంతుగా విరాళాలు అందించారు. మొత్తం రూ.4లక్షల2వేల100 విరాళాలు రాగా శనివారం మీడియా సభ్యులు గ్రామానికి వెళ్లి చిన్నారులకు ఆర్థిక సాయం అందజేశారు. చేవెళ్ల ప్రజల తరపున, మీడియా తరపున శివలీల, భవానీలకు ఎల్లప్పుడు సహాకారాలు ఉంటాయన్నారు. చిన్నారుల చదువులకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మీడియా సభ్యులు రాఘువేందర్, మహేష్, శ్రీనివాస్, శ్రావణ్, పూర్ణచంద్, గ్రామ మాజీ సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈ ని సన్మానించిన శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులు



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 15) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో విద్యుత్ సమస్య తో గత కొన్ని నెలలుగా కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని. ఏఈ రమేష్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన వెంటనే స్పందించి శ్రీనివాస్ నగర్ కాలనీలోని విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించారని కాలనీవాసులు వెల్లడించారు. కాలనీవాసుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించినందుకు ఏ ఈ రమేష్, లైన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, లైన్మెన్ అర్జున్ లను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షుడు నాగేష్ మాట్లాడుతూ కాలనీలోని విద్యుత్ సమస్యలతో పాటు లో వోల్టేజ్ సమస్యను కూడా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులు కిరణ్, శ్రీనివాస్, సతీష్, వేణుగోపాల్, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల కన్నీళ్లను తుడిచిన సుమన్ టీవీ వీడియో

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేవెళ్ళ స్థానికులు, చేవెళ్ళ మీడియా ద్వారా చిన్నారులకు సహాయం



యాలాల మేజర్ న్యూస్ :(నవంబర్ 15) చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుష ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుమార్తెలైన భవానీ శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు చేవెళ్ల న్యూస్ గ్రూప్ ద్వారా 4,02,100 (నాలుగు లక్షల రెండు వేల ఒక్కవంద రూపాయలు) ఆర్థిక సహాయం అందించడం జరిగింది... ఇందులో భాగంగా చేవెళ్ల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు... న్యూస్" వాట్సాప్ గ్రూపులో సుమన్ టీవీ వీడియో చూసి చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు,చదువు,సంరక్షణ కోసం రూ. 2లక్షల ఆర్థిక సహాయం అందించారు. అలాగే చేవెళ్ల ప్రజలందరూ కూడా మీడియా రిపోర్టర్లు ముందుకు వచ్చి
మీ సేవా కార్యక్రమం చేశారు.

గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని "చేవెళ్ల న్యూస్" గ్రూప్ తరపున పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వారి తరపున కార్తీక్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో చేవెళ్ల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రాఘవేందర్,మహేష్,శ్రీనివాస్, శ్రావణ్,పూర్ణచందర్,రాజు, తదితరులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు..

## వికారాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 15): స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు స్వపరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక రోజున, విద్యార్థినులే అధ్యాపకులు గా ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టి, పాఠశాల నిర్వహణ బోధన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థినులు టీచర్లుగా మారి, జూనియర్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల పాఠాలను బోధించారు. ఈ అనుభవం వారికి అధికార బాధ్యత, క్రమశిక్షణ, సమయపాలన గురించి అవగాహన కల్పించింది. విద్యార్థిని జాహ్నవి ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించి, పాఠశాలలోని అన్ని కార్యకలాపాలను పర్యవేక్షించగా ఉపాధ్యాయురాలుగా మామిండ్ల శివాని, కీర్తన, నవనీత, సిరి, దివ్య , ఇంద్రజ, కీర్తి, భార్గవి, భవ్య శ్రీ, మల్లేశ్వరి, ఇందు, అప్స , మాధవి, దీక్ష తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో విద్యార్థినులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఈ దినోత్సవం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు..

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినుల నైపుణ్యాన్ని అభినందించారు. ఉపాధ్యాయురాలుగా పాఠాలు బోధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థినులు కూడా తమకు లభించిన ఈ అద్భుతమైన అనుభవంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## తాండూరు కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ లో 148కేసులు రాజీ...?

### ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ లీల ఆధ్వర్యంలో జరిగిన కేసులు




తాండూరు ,మేజర్ న్యూస్ (నవంబర్ 15):తాండూరు పట్టణంలోని కోర్టులో శనివారం నాడు జరిగిన స్పెషల్ లోక్ అదాలత్ లో 148మంది కేసుల్లో ఉన్న వారు రాజీ కుదుర్చుకున్నారు. కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ లీల ఆధ్వర్యంలో లోక్ అదాలత్ సాగింది. జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టు లో 47కేసులు పరిస్కారం కాగా జరిమానా లుగా ఒక్క లక్ష44వేల ఐదు వందల రూపాయలు ఫైన్ విధించారు. అలాగే మార్నింగ్ కోర్టులో 101కేసులకు గాను జరిమానా లుగా రెండు లక్షలమూపై ఆరు వేల రూపాయలు ఫైన్స్ కట్టారు. తాండూరు టౌన్ తో పాటు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పెద్దేముల్, యాలల, కరణ్ కోట్, బషీరాబాద్, పోలీస్ స్టేషన్స్ లల్లో నమోదు ఐన వివిధ కేసులు లోక్ అదాలత్ లో పరిస్కారం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పలువురు పోలీస్ అధికారులతో పాటు న్యాయవాదులు, పాల్గొన్నారు.

## నూతనకల్ -సికింద్రాబాద్ బస్సులు నిలిచిపోవడంతో ఇబ్బందులు - సేవలను పునరుద్ధరించాలంటూ గ్రామస్తుల వినతి



మేడ్చల్, మేజర్ న్యూస్, నవంబర్, 15: ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ నుంచి సికింద్రాబాద్‌కు నడిచే 233 నెంబర్ ఆర్టీసీ బస్సులు గత మూడు రోజులుగా సక్రమంగా రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు సమయానికి చేరుకోలేకపోతున్న పరిస్థితి నెలకొంది.

ఈ నేపథ్యంలో గ్రామస్తులు, విద్యార్థులు, ఉద్యోగులు కలిసి మేడ్చల్ బస్సు డిపో అసిస్టెంట్ మేనేజర్‌ను శనివారం కలిసి సమస్యను వివరించారు. బస్సు సేవలు నిలిచిపోవడంతో ప్రయాణం కష్టసాధ్యమైందని, తక్షణమే పునరుద్ధరణ అవసరమని వారు విన్నవించారు.

అసిస్టెంట్ మేనేజర్ ఈ సమస్యపై స్పందిస్తూ సోమవారం నుంచి బస్సు సేవలను యథావిధిగా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సద్ది ప్రకాష్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దాది బిక్షపతి, నాయకులు దాది ప్రవీణ్, బోనాల రవి పాల్గొన్నారు.

## బిర్సా ముండా స్ఫూర్తి - గిరిజనుల భవిష్యత్తుకి దిశా నిర్దేశం : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 15): భారత స్వాతంత్ర్య పోరాటంలో తొలి ఆదివాసీ విప్లవ వీరుల్లో అగ్రగణ్యుడైన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం 'జన్ జాతి గౌరవ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిర్సా ముండా చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. ఆదివాసీలలో కొత్త చైతన్యం నింపిన బిర్సా ముండా పోరాటం నేటికీ సమాజానికి మార్గదర్శకమని చెప్పారు. గిరిజనులు తమ సాంప్రదాయ వారసత్వాన్ని కాపాడుకుంటూ, విద్యా%-%ఆర్థిక రంగాల్లో ముందుకు సాగి మరింత శక్తివంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో హరిప్రియ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పద్మజ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి వినోద్, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు-పెట్రోల్ బంకుల అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు : అదనపు కలెక్టర్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 15): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అక్రమాలు, వినియోగదారులపట్ల అన్యా యాలను అరికట్టేందుకు అధికారులు కఠిన పర్యవేక్షణ చేపట్టారు. కలెక్టరేట్‌లో శని వారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో డీసీఎస్వో శ్రీనివాస్ రెడ్డి, ఆయిల్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు, ఎల్పీజీ ఏజెన్సీ డీలర్లు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. ఎల్పీజీ ఏజెన్సీలు వినియోగదారుల నుండి అదనపు చార్జీలు వసూలు చేయడం, పెట్రోల్ బంకుల్లో నీరు కలిసిన ఇంధనం విక్రయించడం, కొలతలో తక్కువ ఇంధనం పోయడం వంటి ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా పౌరసరఫరాల సేవలను పారదర్శకంగా అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆయిల్ కంపెనీ అధికారులు, పౌరసరఫరాల శాఖ బృందాలు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి అక్రమాలను పూర్తిగా అరికట్టాలని ఆయన ఆదేశించారు.

## ఐడిబిఐ బ్యాంకు డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఎక్విప్‌మెంట్ సెర్మనీ'

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్:ప్రోగ్రామ్ ఆఫీసర్ హాస్పిటల్స్ సర్వీసెస్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో 'డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఎక్విప్మెంట్ సెర్మనీ' ఐ డిబిఐ బ్యాంకు ఘనంగానిర్వహించింది. నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా టివివిపి పరిధిలోని ఆసుపత్రులకు అత్యవసర వైద్య పరికరాలను అందజేశారు. పేదలకు,అవసరమైన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమనికార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. అజయ్ కుమార్ కమిషనర్ టివివిపి పేర్కొన్నారు. ఈ సందర్భంగాపరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐడిబిఐ హెూప్ కార్యక్రమాన్ని చేస్తున్న సేవలనుఅభినందించారు. జానకిరామ్, చీఫ్ జనరల్ మేనేజర్,జోనల్ హెడ్,ఐడిబిఐ బ్యాంక్,సందీప్ పట్నాయక్, జనరల్ మేనేజర్,సీనియర్ రీజినల్ హెడ్ ఐడిబిఐ బ్యాంక్ డా.సూర్యశ్రీ రావు, ప్రోగ్రామ్ ఆఫీసర్, హాస్పిటల్ సర్వీసెస్ ఇన్స్పెక్షన్స్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## నూతనంగా మంజూరైన భవిత భవనాల పనులను వెంటనే మొదలుపెట్టాలి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 15):నూతనంగా మంజూరు అయిన భవిత భవనాల పనులను వెంటనే మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి పాఠశాల భవనాల మరమ్మత్తులు, యూనిఫాం, డ్రాప్ బాక్స్, విద్యుత్తు, టాయిలెట్స్ తదితర అంశాలపై ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ , ఇడబ్ల్యుఐడిసి ఏఇ లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతనంగా మంజూరు అయిన పెద్దేముల్, తాండూర్, చౌడాపూర్ మండలాల్లో భవిత కేంద్రాలకు వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనాలపై నీరు నిలవకుండా, చెత్త చెదారం లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా టాయిలెట్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి లో మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ముఖ హాజరు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యాధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని ఆయన సూచించారు. వసతి గృహాలకు, పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని పౌరస అధికారాలకు ఆదేశించారు. పాఠశాలలు వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకా దేవి, పంచాయతీ రాజ్ ఇ.ఇ. ఉమేష్, ఎంఇఓ లు పాల్గొన్నారు.



# అత్యుత్తమ మెడికల్ కళాశాలగా పీఎంఆర్‌ను తీర్చిదిద్దుతాం

▶▶ పేదలకు మంచి వైద్య సేవలందించాలి ▶▶ ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి






చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): దేశంలోనే అత్యుత్తమ మెడికల్ కళాశాలగా డా. పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలను తీర్చిదిద్దన్నున్నట్లు కళాశాల చైర్మెన్, ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల ఒరియేంటల్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. డ్రీమ్డ్ యూనివర్సిటీగా పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. వైద్యులు బాధ్యతగా సేవలందించాలని సూచించారు. పేదలకు మంచి వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులను దేవుళ్లతో సమానంగా చూస్తారని చెప్పారు. ప్రతిరోజు పట్నం మహేందర్‌రెడ్డి కళాశాలలో 1800మంది రోగులు వస్తున్నారని, వారికి ఉత్తమైన వైద్యసేవలందిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి తమ మెడికల్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించామన్నారు. గ్రామాలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు, కళాశాలలో ఉత్తమమైన వైద్య పరికరాలు, మెరుగైన బోధన, ప్రయోగశాలాలు ఉన్నాయన్నారు. వైస్ చైర్మెన్ వరదారెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి పనిచేయాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలన్నారు. విద్యార్థులు జ్ఞానం సంపాదించాలని, అధ్యాపకులు బోధించిన పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. కుటుంబపరంగా ఎదగాలని, తల్లిదండ్రులు పిల్లలను సంతోషంగా ప్రోత్సాహించాలన్నారు. డాక్టర్లను దేవుళ్లతో పోలుస్తారని, అందుకు మీరంతా మంచి డాక్టర్లుగా కావాలని సూచించారు. అనంతరం కళాశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులు శివానీ రూ. 1లక్ష, సునీల్ ఘట్కారి రూ. 75వేలు, మహమ్మద్ అజ్మీన్ రూ. 50వేలు, ముసైబా రూ. 25వేల చెక్కులను చైర్మెన్, వైస్ చైర్మెన్ అందజేశారు ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ జోయారాణి, మెడికల్ సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డా. గౌరీ, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, జీఎం నాగేశ్, ఏజీఎం రవివర్మ, సీవోవో అజీమ్, ఏవో వినోద్, సిబ్బంది కిరణ్, అనిల్, విక్రమ్ తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 15)గురుకుల పాఠశాల చదువుకునే విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.... నార్సింగి మున్సిపల్ 10.లక్షల నిధులతో విద్యార్థులకు పింక్ టాయిలెట్లను నిర్మించామని వెల్లడించారు. వీటితోపాటు సి ఎస్ ఆర్, వంశీరామ్ వినీల్ వెంచర్స్ సంస్థ ప్రతినిధులు 10 లక్షల రూపాయల నిధులతో 60 కె. మీటర్ల సామర్థ్యం గల సంపు నిర్మాణం చేపట్టారన్నారు. సాకే టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్సార్ ఇన్నోవేషన్, కేజీ రెడ్డి కాలేజ్ వారి భాగ్యస్వామ్యంతో ఇన్సినేరేటర్ ను ఏర్పాటు చేశారు. ఇలా ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించామని వెల్లడించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణం లో బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, డి ఇ ఇ నరేష్, ఏ ఈ శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రీకారం

**"యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందితేనే సమాజ అభివృద్ధి : ఎమ్మెల్యే"**






బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్15): యువతలో క్రీడాలపై ఆసక్తిని పెం పొందిం చడంలో శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సబితా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌అఖిల భారత సిరావి సమాజ్ భాగ్యనగర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌కు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందితే శారీరక ధారుధ్యం పెరగడంతో పాటు శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు భావన, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో సిరావి సమాజ్ ప్రతినిధులు, క్లబ్ సభ్యులు, క్రీడాకారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## సుందర్ సింథటిక్ కంపెనీని మూసేయండి...

**-పొగ,దుమ్ము కాలుష్యంతో పంటలు నల్ల బారుతున్నాయి..- మీర్జాపూర్ గ్రామ రైతులు ఆందోళన**



పూడూర్, మేజర్ న్యూస్,(నవంబర్ 15) సుందర్ సింథటిక్ కంపెనీ నుండి యదేచ్ఛగా దుమ్ము,పొగ వస్తుందని మీర్జాపూర్ గ్రామ రైతులు ఆరోపించారు. శనివారం మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామ పరిధిలోని సింథటిక్ కంపెనీలో తయారయ్యే రేసిన్ తో కళ్ళ మంటలు వస్తున్నాయని తెలిపారు. మిర్జాపూర్ గ్రామానికి చెందిన తెలుగు పెంటయ్య అనే రైతు రోడ్డుకు అడ్డంగా కట్టెలు వేసి వాహనాల రాకపోకలను ఆపేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతును ఒప్పించడానికి ప్రయత్నించారు. పంటలు కోసే సమయంలో మొక్కజొన్న పత్తి పూల పై దుమ్ముచేరి పంటలు నల్లగా మారాయని తెలిపారు. ఈ కంపెనీతో పంట నష్టం ఏర్పడి దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సుందర్ సింథటిక్ కంపెనీని మూసివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని కంపెనీని నుండి వెలువడే వ్యర్థాలను దుమ్మును నివారించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఆగస్టు నెలలో నూతన కంపెనీ ఏర్పాటు కొరకు ప్రజాభిప్రాయ సేకరణ చేయగా రైతులు గ్రామస్తులు వ్యతిరేకించి ఆర్డీవో రెవెన్యూ అధికారులకు కంపెనీని ఆపాలని వినతిపత్రం ఇచ్చారని గుర్తు చేశారు. సుందర్ సింథటిక్ కంపెనీని మూసేసి మీర్జాపూర్ గ్రామ రైతులను గ్రామాన్ని దుమ్ము, ధూళి నుండి కాపాడాలని కోరారు. వాహనదారులకు ఇబ్బంది కలిగించరాదని పోలీసులు తెలపడంతో రైతులు ఆందోళన విరమించారు.

## అక్రమంగా గోవుల తరలింపు అదుపులో నిందితులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 15): కృరమైన పద్ధతిలో అక్రమంగా ఆవులను తరలిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసి 40 ఆవులను స్వాధీనం చేసుకున్న సంఘటన ఘట్కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఘట్కేసర్ ఇన్స్పెక్టర్ ఎం బాలస్వామి తెలిపిన వివరాలు.. ఘట్కేసర్ పోలీసు స్టేషన్ పరిధి అవుటర్ రింగ్డు ఎగ్జిట్ వద్ద అక్రమంగా ఆవులను క్రూరమైన పద్ధతిలో తరలిస్తున్నారనే సమాచారంతో ఘట్కేసర్ పోలీసులు శనివారం మద్యాహ్నం వాహనాల తనిఖీ జరిపి గోవులను తరలిస్తున్న అశోక్లాండ్ లారీ(ఏపీ 16 టీక్యూ 1497)ని స్వాధీనం చేసుకున్నారు. ఒక్క లారీలో 40 ఆవులను అహారం, నీరు యివ్వకుండా అతి క్రూరమైన పద్ధతిలో తరలిస్తుండటంతో లారీ డ్రైవర్లు శివ, బన్నీ, హెల్పర్లు గోవింద్, రాజులను అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని కబేళాకు తరలిస్తున్న 40 ఆవులను స్వాధీనం చేసుకుని జియాగూడ గోశాలకు తరలించినట్లు తెలిపారు. అవుల అక్రమ రవాణాపై పర్యవేక్షణను మరింత కఠినతరం చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

# ఘనంగా ఎస్ఐఎస్ సంస్థ వార్షికోత్సవ వేడుకలు...

- వైద్య రంగంలో సాంకేతిక మార్పులకు కృషి చేస్తున్న ఎస్ఐఎస్ సంస్థ.. - దేశంలో నే వైద్యరంగంలో సముచిత మార్పులు తెచ్చిన సాఫ్ట్వేర్ అభివృద్ధి సంస్థ ఎస్ ఐ ఎస్

- ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మెల్కియస్ మంగళం ఆంథోనీ



మొయినాబాద్ మేజర్ న్యూస్ నవంబర్ 15): వైద్య రంగంలో సాంకేతిక మార్పులకు కృషి చేస్తున్నట్లు ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మెల్కియస్ మంగళం ఆంథోనీ తెలిపారు. ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సర్జికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (ఎస్ఐఎస్)కు అనుబంధ సంస్థ తన 25వ వార్షికోత్సవ వేడుకలను అజీజ్‌నగర్‌లోని అయానా రిసార్ట్స్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో ఆవిష్కరణాత్మక సాఫ్ట్‌వేర్ పరిష్కారాలు అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పారు. అంబులేటరీ సర్జరీ సెంటర్లు (ఏఎస్సీ), ఆసుపత్రులను మరింత స్మార్ట్‌గా చేయడానికి సహాయపడుతున్నాయని తెలిపారు. భారతదేశంలోని నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణుల ప్రతిభను సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, నాణ్యతలో వినియోగించిన తొలి ఆరోగ్య సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఒకటిగా ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా శస్త్రచికిత్స సేవలలో ముందంజలో ఉన్న టెక్నాలజీ ప్రొవైడర్‌గా ఎదగడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలోని 2,700కు పైగా అంబులేటరీ సర్జరీ కేంద్రాలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇరవై ఐదేళ్ళు పూర్తి కావడం అనేది భారతదేశంలోని మా బృందం నిబద్ధతకు నిదర్శనమన్నారు.



శస్త్రచికిత్స సేవలందించే వైద్యులు ఆపరేషన్లలో సమర్థత పెంచేందుకు, ఫలితాలు మెరుగుపరిచేందుకు సహాయపడే సాంకేతికతను అభివృద్ధి చేయడంలో మా సహచరులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ ప్రయాణంలో సాధించిన కీలక మైలురాళ్లను గుర్తు చేసుకోవటమే కాకుండా, ఇన్నోవేషన్‌పై మా నిబద్ధతను కూడా సూచిస్తుందన్నారు. గత ఇరవై ఐదేళ్లుగా ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా తన సామర్థ్యాలను విస్తరించిందన్నారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, క్వాలిటీ అష్యూరెన్స్, రెవెన్యూ సైకిల్ సర్వీసెస్, మెడికల్ కోడింగ్ వంటి విభాగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించిందన్నారు. ప్రస్తుతం ఈ అనుబంధ సంస్థలో 150కు పైగా నిపుణులు వివిధ విభాగాల్లో పని చేస్తున్నారని తెలిపారు. శస్త్రచికిత్స సేవలందించే వైద్యులకు క్లినికల్, ఆపరేషనల్, ఫైనాన్షియల్ పరంగా మరింత సమర్థంగా మార్చే టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్ కార్యాలయ సిబ్బంది నోయిడాలోని ఎస్ఐఎస్ రెవెన్యూ సైకిల్ సర్వీసెస్ కార్యాలయ బృందం ఒకే వేదికపైకి వచ్చారు. అమెరికాలోని ఎస్ఐఎస్ ఎగ్జిక్యూటివ్ టీమ్ సభ్యులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం వేడుకలు...స్పోర్ట్స్ మీట్

"విజేతలకు పతకాలు, అభినందన పత్రాలు అందజేత" "లార్డ్స్ స్కూల్ విద్యార్థుల నైపుణ్యాల్లో పరిపూర్ణ వికాసాన్ని పెంపొందించాలి "

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 15): లార్డ్స్ గ్రూప్ ఆఫ్ సంస్థ పలు బ్రాంచీలలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని లార్డ్స్ స్కూల్ బడంగ్‌పేట్‌లో బాలల దినోత్సవ వేడుకలు, స్పోర్ట్స్ మీట్‌ను అంగరంగ వైభవంగా రంగురంగులంగా నిర్వహించారు. వివిధ క్రీడా పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు, అభినందన పత్రాలను పాఠశాల నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి విజేతలకు పురస్కారాలు అందజేసి ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..లార్డ్స్ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల సంపూర్ణ వికాసానికి అవసరమైన శిక్షణను అందిస్తున్నాం" అని పేర్కొన్నారు.

వైస్ చైర్మన్ భైర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...,విద్యార్థుల అంతర్గత ప్రతిభను వెలికితీసి, వారి సంపూర్ణ అభివృద్ధికి దోహదపడడంలో లార్డ్స్ స్కూల్ ఎప్పుడూ ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై పిల్లలకు ఉత్సాహాన్నిచ్చారు.

ఈ వేడుకల్లో లార్డ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.







# మేడ్చల్ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

పుస్తక ప్రదర్శనను చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ అరుంధతి ఆవిష్కరణ




మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్, 15): మేడ్చల్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా ప్రారంభమై కొనసాగుతున్నాయి. వారోత్సవాల రెండో రోజు భాగంగా శనివారం మేడ్చల్ గ్రంథాలయంలో ప్రత్యేక పుస్తక ప్రదర్శనను నిర్వహించారు.

ప్రదర్శన కార్యక్రమాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జి. అరుంధతి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రంథాలయాలు ప్రతి వయసు వర్గానికి జ్ఞానభాండాగారాలుగా సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, పిల్లలు, మహిళలు, వృద్ధులు అందరికీ ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉండటం అభినందనీయమన్నారు. గ్రంథాలయానికి వచ్చే ప్రతి పాఠకుడు ఇక్కడ లభించే జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పౌరుడిగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల అధ్యాపకులు అనంత పద్మనాభం, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి జీవితం అందించే గొప్ప వ్యక్తులు వైద్యులు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 15 ) : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా ఆస్పత్రులు పనిచేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రులు పేదలను దృష్టిలో పెట్టుకొని వ్యాపార దృక్పథంతో వ్యవహరించవద్దన్నారు. వైద్యులు దేవుళ్లతో సమానమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికీ జీవితం అందించే గొప్ప వ్యక్తులను రంగారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి,కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, గుండ్లపల్లి ధన్‌రాజ్ గౌడ్, కోశికె ఐలయ్య, కుంట గోపాల్ రెడ్డి, కాకుమాను సునీల్, వంగేటి గోపాల్ రెడ్డి, గుండా ధన్ రాజ్, పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు డా.అభిలాష్ రెడ్డి, డా.వంశీధర్ రెడ్డి, డా.శ్రీనివాస్, డా.శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా త్యాగధనుల పోరాట స్ఫూర్తిని ప్రజల్లో రగిలించాలి

రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 15) : ఎర్రజెండా పార్టీ వందేళ్ల పండగను ఘనంగా నిర్వహించుకోవాలని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి పిలుపునిచ్చారు. భారత గడ్డపై ఎర్రజెండా అడుగుపెట్టి 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రాలు పంపిణీ చేసి, పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలంతో ఎర్రజెండా భారత దేశంలో నిలబడగలిగిందన్నారు. ఎర్రజెండా వందేళ్ల పండగలో ప్రతి ఒక్క కార్యకర్త పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పండగ వాతావరణాన్ని తీసుకొచ్చి, ఎర్రజెండా వీరుల త్యాగాలను తెలియజేయాలన్నారు. త్యాగదనుల పోరాట స్ఫూర్తిని ప్రజల్లో రగిలించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎం.బాలయ్య, ఎస్.జగన్ మోహన్ రెడ్డి, బి.విజయ, ఎన్.పద్మ, రేఖ, అండాలు, వి.కాటంరాజు, బి.నిర్మల, ఎ.అంజమ్మ, ఎండీ పర్వీన్, ఎస్.లక్ష్మమ్మ, ఎస్. సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం...

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..



పూడూర్ ,మేజర్ న్యూస్, (నవంబర్ 15): చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ప్రధానోపాధ్యాయులు హనుమంతు రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చెన్గోముల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు విద్యాశాఖ మంత్రిగా,ఆర్జేడిగా,కలెక్టర్గా, డీఈవోగా,డిప్యూటీ డిఈఓ గా,ఎంఈఓ గా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మీరు కన్న కళలు నెరవేరాలంటే నిరంతర కృషి ఎంతో అవసరమని సూచించారు. క్రమశిక్షణతో మెలిగినప్పుడే సమాజంలో మంచి స్థాయి,కీర్తి ప్రతిష్టలు వస్తాయని తెలిపారు. యుగపురుషులు మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తయారుచేసిన తరలించిన చర్యలు తప్పవు : ఎస్సై వెంకటేష్

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 15) మండలంలోని శెట్టిపల్లి గ్రామా శివారులో గ్రామానికి చెందిన పర్వతాలు, శ్రీశైలం లు అక్రమంగా నిర్వహిస్తున్న ఇసుక ఫిల్టర్లు ,బెడ్లను రెవెన్యూశాఖ, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించి జెసిబి సహాయంతో ధ్వంసం చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక ఫిల్టర్ లను ఏర్పాటు చేసి మట్టితో కృత్రిమ ఇసుక తయారుచేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఫిల్టర్ నిర్వాహకులు పర్వతాలు, శ్రీశైలం లను అరెస్టు చేసి బైండోవర్ చేస్తామని ఆయన వివరించారు. అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తయారుచేసిన, తరలించిన చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దాడులలో ఎస్ఐ సీతారాం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు నష్టపరిహారం రెండు కోట్లు ఇవ్వాలి : బిజేపీ నాయకులు బొక్క నర్సింహారెడ్డి



మహేశ్వరం,మేజర్న్యూస్(నవంబరు 15): నాగిరెడ్డిపల్లి గ్రామంలో 198 ఎకరాల పట్టా ప్రభుత్వ భూములను టీజీఐఐ సి ఐటీ ఇండస్ట్రియల్ కారిడార్ నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నందున భూమిలో కోల్పోతున్న రైతులందరికి రెండు కోట్ల రూపాయాలు పరిహారం అందించాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాయలంలో భూములు కోల్పోయిన రైతులకు అధిక మొత్తంలో నష్టపరిహారం అందించాలని రైతులతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాగిరెడ్డి పల్లిలో భూములలో అన్ని పట్టాదారుల వద్ద 196 0 ,70 సంవత్సరములలో కొన్న పట్టా భూములు ఉన్నందున మాకు ప్రాబ్లం ద్వారా ఒక ఎకరాకు కోటి పది లక్షలు ఇస్తామంటూ ఆర్డీవో చెప్పడం జరిగింది. కానీ పట్టా దార్ల వద్ద కొన్న పట్టా భూములను ప్రభుత్వం తీసుకుంటున్నందున ఒక ఎకరాకు రెండు కోట్ల రూపాయలు, ఒక ఎకరా పోయిన ఒక ఎకరాకు రెండు కోట్ల రూపాయలు నాగారం గ్రామ రెవెన్యూలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ భూమి ఉన్నందున 250 గజాల ఇండ్ల స్థలం కేటాయించాలని, రైతులకు పరిహారం ఇచ్చే డబ్బులు కూడా ఒకే విడుతలో అందజేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్తో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు సిద్ధు మాధవచారి , బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు కడల పర్వతాలు రాజు , బిజెపి మండల దళిత మోర్చా అధ్యక్షులు గొల్లూరి మాధవ్, ఆంగోత్ కృష్ణ నాయక్ మండల బిజెపి నాయకులు మిద్దె చెన్నారెడ్డి , మిద్దె శివారెడ్డి , చేగురి వెంకటరెడ్డి, ఎస్ సురేందర్ చారి , తూర్పాటి కృష్ణ, తూర్పాటి కృష్ణ. కడల మల్లేష్, చేగురి అశోక్ రెడ్డి, కడల వెంకటరములు , నందిపల్లి అరవింద్ ఏర్పుల రాజా తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ విజయమే ప్రజాపాలనకు రుజువు

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 15) : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ఆకర్షితులైన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు తమ మద్దతును పూర్తిస్థాయిలో ప్రకటించే విధంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించడమే ఇందుకు నిదర్శనమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ స్పష్టం చేశారు. శనివారం ఆయన మేజర్ న్యూస్తో మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వ్యూహాలకు ప్రజానుకూల ఫలితం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయమన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన మొదటి ఉప ఎన్నికలో భారీ విజయం సాధించడం మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పోరేషన్ చైర్మెన్లు అందరి కృషితోనే విజయం సాధించడం జరిగిందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బాలల రక్షణ, నైపుణ్యాలపై అవగాహన




చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 15)ః విద్యార్థులకు జ్ఞానం, నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు మండల విద్యాధికారి పురన్దాస్ అన్నారు. చేవెళ్ల మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, చేవెళ్ల, దేవునిఎర్రవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర, బాలికల, కేజీబీవీ పాఠశాలలో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సహకారంతో చేతన కార్యక్రమం ప్రారంభించి సమగ్ర బాలల రక్షణ, నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంఈవో పురన్దాస్ మాట్లాడుతూ.... ప్రస్తుతం పిల్లలు ఎదుర్కొనే సవాళ్లను, సురక్షితంగా జయించేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన జ్ఞానం, స్పష్టత, ఆత్మ విశ్వాసం, జీవన నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు, భవిష్యత్తులో ధైర్యవంతంగా, బాధ్యతగా, సామాజిక చైతన్యం గల పౌరులుగా ఎదగడానికి సహాయపడుతుందన్నారు. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఫౌండరీ కౌముది మాట్లాడుతూ.... ప్రతి చిన్నారికి విశ్వాసం, గౌరవం, సరైన సమాచారంతో ఎదగడానికి హక్కు ఉందని, విద్యార్థుల సంక్షేమం కోసం పాఠశాలలతో కలిసి నిరంతరం పనిచేస్తామని చెప్పారు. ఫౌండేషన్ తరపున బాలల, మహిళల భద్రత, సాధికారత, ఋతు పరిశుభ్రత, విద్యా, లింగ సమానత్వం మానషిక ఆరోగ్యం వంటి రంగాల్లో 72వేల మంది పిల్లలు, 41వేల మంది పెద్దలతో పనిచేసిందన్నారు. చేతన కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించి సమాజాన్ని నిర్మించడమే పౌండేషన్ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ చిన్నపురెడ్డి, ఫౌండేషన్ డైరెక్టర్ హర్షచావ్లా, ఫౌండర్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్లో 167 కేసులు పరిష్కారం




చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 15)ః కక్షిదారులు లోక్అధాలత్ను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ జిల్లా జడ్జీ శ్రీనివాసులు, చేవెళ్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య, అన్నారు. చేవెళ్ల కోర్టు ఆవరణలో శనివారం జూనియర్ సివిల్ జడ్జీ విజయ్కుమార్ ఉపధ్యాయతో కలిసి నిర్వహించిన లోక్అధాలత్లో 167కేసులు పరిష్కరించారు. ఈసందర్భంగా చేవెళ్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య మాట్లాడుతూ.... లోక్అధాలత్లో పెండింగ్లో ఉన్న కేసులను రాజీతో తక్షణమే పరిష్కరించుకోవచ్చున్నారు. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని, రాజీమార్గం ఎంచుకుని కేసులను లోక్అధాలత్లో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈలోక్ అధాలత్లో సీనియర్ సూపరింటెండెంట్ యాదయ్య, క్రిష్ణవేణి, ఇందిర, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాధులు, కోర్టు సిబ్బంది నర్సింలు, అనిల్కుమార్, అనంద్కుమార్ తదితరులు ఉన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి, మేజర్న్యూస్ (నవంబర్ 15) : మండల పరిదిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన గడ్డం విజయ్ కుమార్ యాదవ్ నేటి శుభోదయం పత్రిక విలేకరి నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని సత్యనారాయణ స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు ముజుబుర్ రెహమాన్, రాఘవేందర్ గౌడ్, శంకర్ యాదవ్, పర్వతాలు, తలకొండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దరువుల శంకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఎన్నెన్నోడ్ల వెంకట్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చప్పిడి తిరుపతి, జనం సాక్షి రిపోర్టర్ తూర్పు శీను, మనం పేపర్ రిపోర్టర్ రాచాలపల్లి రాజు, మండల పాత్రికేయ మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ ప్రత్యేక పూజలో ఎనుముల కృష్ణారెడ్డి



తలకొండపల్లి, మేజర్న్యూస్ (నవంబర్ 15) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణ రెడ్డి శనివారం మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలి, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ , తిరుపతి, సింగర్ అసుర, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బికెఆర్ దంపతులు



మాడ్గుల, మేజర్న్యూస్(నవంబర్ 15): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి అలివేలు పర్వతాలు దంపతుల కుమార్తే అనూష, అదే గ్రామానికి చెందిన మట్ట నర్సింహ్మా, లలితమ్మ దంపతుల కుమారుడు శివగౌడ్తో శనివారం నిర్వహించిన నిశ్చితార్థ కార్యక్రమానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్సి మాజీ చైర్మన్ భట్టు కిషన్రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు, మాజీ ఉపసర్పంచ్ కారింగ ధనయ్యగౌడ్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులను ఆశీర్వదించి అభినందించారు. వధూవరులను ఆశీర్వదించినవారిలో నాయకులు, గ్రామస్థులు పంజుగుల వెంకన్న, గుమ్మడవెల్లి జంగయ్య, పల్లె శ్రీను, పంజుగుల శివ రాజా , కాట్ల యాదయ్య, మొగుతాల అంజయ్య, చంద్రయ్య పంజుగుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న గోపాల్ గౌడ్

### ప్రత్యేక పూజల నిర్వహణ



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 15) : మండలంలోని ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామిని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ పల్లె గోపాల్ గౌడ్ శనివారం దర్శించుకున్నారు. కార్తీక మాసం శనివారం కావడంతో రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుగ్గ రామలింగేశ్వర స్వామిని కొలిస్తే.. కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని తెలిపారు. అందుకే మరో దక్షిణ కాశీగా పిలుస్తారని తెలిపారు. బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం మరింతగా అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఆయన వెంట కొత్తపల్లి సాయి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి

### జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 15) : ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని ఆరుట్లలో జరుగుతున్న బుగ్గ రామలింగేశ్వర స్వామిని ఆయన కుటంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, జాతరలో ప్లాస్లిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. ప్రధాన రోడ్డు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థ్యాలు లేకుండా, దుకాణ సముదాయాల ముందు రోడ్లపై చెత్త వేయకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో బాలశంకర్, ఎంపీవో ఉమారాణి, సూపరింటెండ్ అజీమ్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, అనిల్, పాండు రంగారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మెన్ అనంగల్ల యాదయ్య, సభ్యులు రమణారెడ్డి, వెంకటేష్, సురేష్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది విజయ్ కుమార్, లక్ష్మీ కాంత్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఎల్లంపల్లిలో 'పరువు హత్య'...!

- తమ్ముడి ప్రేమకు అన్న బలి
- కిడ్నాప్ చేసి దళితుడి దారుణ హత్య
- కులాంతర వివాహం తెచ్చిన తంటా
- గ్రామంలో విషాద చాయలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 15): వారు ప్రేమించు కున్నారు... పెద్దలను ఎదిరించి కులాంతర వివాహం చేసుకున్నారు... ఇది జీర్ణించుకోలేని అమ్మాయి తండ్రి అబ్బాయి అన్నను కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేశాడు. దళిత సామాజిక వర్గానికి చెందిన అబ్బాయి అదే గ్రామానికి చెందిన బీసి సామాజిక వర్గానికి చెందిన అమ్మాయితో కులాంతర ప్రేమ వ్యవహారం కాస్త పరువు ప్రతిష్టకు దారితీసింది. ఈ వ్యవహారానికి ఏమాత్రం సంబంధం లేని అబ్బాయి అన్నను అమ్మాయి తండ్రి దారుణంగా హత్య చేసిన సంఘటన షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించిన వివరాలిలా ఉన్నాయి. ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర మల్లయ్యకు నలుగురు కుమారులు. మల్లయ్య చిన్న కుమారుడు ఎర్ర చంద్రశేఖర్ ఎల్లంపల్లి గ్రామంలోని బీసి సామాజిక వర్గానికి వర్గానికి చెందిన భవాని అనే యువతిని ప్రేమించాడు. తమ ప్రేమకి కులం అడ్డువస్తుందని బావించిన చంద్రశేఖర్ తను ప్రేమించిన యువతిని తీసుకుని హైదరాబాద్ వెల్లిపోసి పెళ్ళి చేసుకున్నాడు. దీంతో ఈ విషయాన్ని జీర్ణించుకోలేని యువతి భవాని తండ్రి వెంకటేష్ మరికొంత మంది వ్యక్తులతో కలసి చంద్రశేఖర్ అన్న అయిన ఎర్ర రాజశేఖర్‌ను టార్గెట్ చేశాడు. ఈ నెల 12న పథకం ప్రకారం రాజశేఖర్‌ను కిడ్నాప్ చేసి మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం ఎన్నన్‌గండ్ల గ్రామ శివారుకు తీసుకువెల్లి దారుణంగా కొట్టి పెట్రోల్ పోసి నిప్పంటించారు.



ఇలా విషయం బయటకు..

నవాబ్‌పేట మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్మన్‌గండ్ల వద్ద గుర్తు తెలియని 25 నుండి 330 సంవత్సరాల వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు ఆ స్టేషన్ ఎస్ఐ ఇటీవలే మీడియాకు ఒక ఫోటో విడుదల చేశాడు. ఈ నేపథ్యంలో ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ హత్యకు గురయినట్లు గుర్తించారు. తమ్ముడి ప్రేమ వ్యవహారంలో ఏమాత్రం సంబందం లేని అన్నను దారుణంగా హత్యచేయడంతో గ్రామంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారిపోయాయి. ప్రస్తుతం దారుణానికి పాల్పడ్డ నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం

## ఎంపీ ఈటెల రాజేందర్ సహకారంతో పవర్ బోర్ల నిర్మాణం

**కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంజూరు చేసిన నిధులతో మౌలాలిలో పవర్ బోర్ల నిర్మాణ పనులు ప్రారంభమైనాయని డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం ఆమె మౌలాలి డివిజన్ పరిధిలోని పిబీ కాలనీ ,గోకుల్ నగర్ కాలనీ లలో ఎంపీ ఈటల రాజేందర్ మంజూరు చేసిన నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పవర్ బోర్లను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ లో గతంలోని నాయకుల నిర్లక్ష్యమో, గత ఎమ్మెల్యే, ఎంపీల నిర్లక్ష్యమో కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఎంపీ నిధుల కేటాయింపు లో మౌలాలికి మొండి చెయి మిగిలిందని విమర్శించారు. నీటి ఇబ్బందులను గుర్తిం చిన తాను పిబి కాలనీ, గోకుల్ నగర్, ద్వార కామయి ఇలా పలు కాలనీవాసులను తీసు కొని వెళ్ళి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేం దర్ ని కలిసి కొత్త బోర్లు వేయించాలని కోరిన ట్లు కార్పొరేటర్ తెలిపారు. ప్రతి ఎండాకా లంలో మౌలాలిలో ఉండే పలు కాలనీలలో నీటి ఎద్దడికి గురవడం మనకు తెలిసిందే. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి ఎంపి నిధులు కేటాయిస్తానని ఆయన చెప్పడమే కాకుండా, వెంటనే నిధులు మంజూరు చేశారని చెప్పా రు. ఆ నిధులతో ఈరోజు మౌలాలిలో గోకుల్ నగర్, పీబి కాలనీలో నూతనంగా పవర్ బోరు నిర్మాణ పనులు ప్రారంభమైనాయని ఆమె వెల్లడించారు. తమ కాలనీలలో నీటి సమస్య పరిష్కారమైనందుకు పిబీ కాలనీ ,గోకుల్ నగర్ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజెపి మౌలాలి డివిజన్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్ నేత, సాయినాధపురం, పార్వతి నగర్ కమిటీ అధ్యక్షుడు పూలపల్లి మాధవ్ యాద వ్, మోహన్ రెడ్డి, శ్యాంసుంద ర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, రామచంద్ర రెడ్డి, అడ్వ కేట్ కాశీనాథ్, పిబి కాలనీ ప్రెసిడెంట్ గోపాల్ గౌడ్, రామచంద్రరావు,మల్లేశ్వరరావు, బీర ప్ప, చారి, ఈశ్వరప్ప, సందీప్, నారాయణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పోటీలో గీతం విద్యార్థికి బంగారు పతకం

### ఇండియన్ పికిల్ బాల్ నేషనల్స్-2025లో అద్భుత ప్రతిభ చాటిన ఆశ్రిత రాజు దాట్ల

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీ–2025లో 18 ఏళ్లలోపు బాలికల రాష్ట్ర జట్టు ఈవెంట్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని బీ.ఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల అద్భుత ప్రతిభ కనబరచి బంగారు పతకాన్ని గెలుపొందింది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ టోర్నమెంటును భారతీయ పికిల్ బాల్ అసోసియేషన్ బెంగళూరులో ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తోంది. కర్ణాటక పికిల్ బాల్, ప్రియా ఉత్పత్తి–సబాలా (మిల్లెట్లతో తయారీ), ఇండియన్ పికిల్ బాల్ అసోసియేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఛాంపియన్ షిప్, దేశవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి యువ ప్రతిభను ఒకచోట చేర్చింది. ఈ పోటీలో అసాధారణ నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి,




అంకితభావాన్ని ప్రదర్శించిన ఆశ్రితకు డైరెక్టర్ ప్రవృత్ బి.హెచ్., చీఫ్ రిఫరీ కునాన్ పోఖామా సంతకాలతో కూడిన ప్రశంసా పత్రంతో పాటు బంగారు పతకాన్ని ఇచ్చి సత్కరించారు . ఆశ్రిత సాధించిన అత్యుత్తమ విజయానికి గీతం సీనియర్ నాయకత్వం అభినందనలు తెలిపింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి తదితరులు జాతీయ వేదికపై గీతం తరపున అద్భుతంగా ప్రాతినిధ్యం వహించి, విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచినందుకు ఆమెను ప్రశంసించారు. క్రీడా రంగంలో ఆమె నిరంతరం రాణించాలని మీ అభిలషించారు.

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయం....

**మాజీ మేయర్ అమర్ సింగ్**





మేడిపల్లి ,మేజర్ న్యూస్ (నవంబర్ 15): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని లేక్ వ్యూ కాలనీ, వినాయక నగర్,విష్ణుపురి కాలనీల్లో కొనసాగుతున్న పలు అబివృద్ధి పనులతో పాటు రోడ్డు నిర్మాణ పనులను శనివారం నగర మాజీ మేయర్ అమర్ సింగ్. మాజీ డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ తో కలసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 17వ డివిజన్ ప్రజల మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, నాన్యమైన మౌళిక వసతుల కల్పనలో భాగంగా అత్యాధునిక హైమాస్ లైట్లు, సీసీ రోడ్డు పలు అభివృద్ధిపనులను ప్రాభించామని తెలిపారు.ముఖ్యంగా కనెక్టివిటి సీసీరోడ్డు పనులు త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.డివిజన్లోని పలుకాలనీలను కలుపుతూ.. సీసీరోడ్డు పనులు జరుగుతున్నట్లు డివిజన్ అబివృద్ధికి ఈ కనెక్టివిటి రోడ్లు దోహదపడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ నగరపాలక సంస్థను సందర్శించిన పీహెడి స్కాలర్స్





మేడిపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 15): పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో ఆర్సియుఈఎస్ ఆధ్వర్యంలో జాగ్రఫీలో డాక్టర్‌ఆఫ్ ఫిలాసఫి చేస్తున్న విధ్యార్థులు పర్యటించారు. నగరపాలక సంస్థ కార్యాలయాన్ని శనివారం సందర్శించి జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, క్షేత్రస్థాయిలో నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ఆరా తీశారు. పలువురు విద్యార్థులు పలు సమస్యలపై నగరపాక సంస్థ కమిషనర్ త్రిలేశ్వర్ రావుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తడిపొడి చెత్తను వేరు చేయటం, పునః వినియోగం చేసే విధాన ప్రక్రియను పరిశీలించారు.ఈ పర్యటన తమకు సంతృప్తినిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్. డిఈ సాయినాద్ గౌడ్, ఏఈ వినీల్ కుమార్ మేనేజర్ క్రాంతికుమార్. కిషోర్ కుమార్, ఎస్ఐఐ ప్రవీన్ కుమార్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): మండల పరిదిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గత కొంత కాలంగా అనారోగ్యముతో బాదపడుతూ గ్రామ పంచాయతీ కార్మికుడు పెంటమళ్ళ దశరథం శనివారం మృతి చెందారు. మృతి విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. చంద్రశేఖర్ రెడ్డి బాదిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అదేవిధంగా గత రెండు రోజుల క్రితం అనారోగ్యముతో మృతి చెందిన మోర మల్లయ్య ముదిరాజ్ కుటుంబాన్ని, గత వారం రోజుల క్రితం మృతి చెందిన కావలి పెద్దమ్మ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయంగా 7వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, బుచ్చిబాబు, కొండల్ వాల్మీకి, నర్సింహ్మ, జీవా, యాదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్లులేని నిరుపేదల్లో వెలుగులు నింపిన ఇందిరమ్మ పథకం

- ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో కొల్కులపల్లిలో తొలివిడతగా 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- 37 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించగా 90శాతం నిర్మాణాలు తుదిదశకు చేరాయి
- భట్టు తిరుపతిరెడ్డి, ప్రేమలత దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 15):ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇండ్లులేని నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నదని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కొల్కులపల్లి గ్రామపంచాయతికి ప్రభుత్వం ద్వారా తొలివిడతగా 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 37 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభించి కొన్ని ఇండ్లు పూర్తి కాగా మిగతా ఇండ్ల 90శాతం పనులు పూర్తయి తుదిదశకు చేరడం జరిగిందని ఆయన వివరించారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన భట్టు తిరుపతిరెడ్డి, ప్రేమలత దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఇండ్లులేని నిరుపేదలు సొంత ఇంటి నిర్మాణాలకు పడిగాపులకే పరిమితమయ్యారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తూ ఒక్కో ఇంటికి గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా 5లక్షల రూపాయల నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో కొల్కులపల్లిని పూరిగుడిసెలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి శాయశక్తులా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ఐఐటి, నీట్ ఆన్‌లైన్ పరీక్షలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): మాడ్గుల మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఐఐటి, నీట్ ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించగా పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐటి, నీట్ ఆన్‌లైన్ పరీక్షలను పాఠశాల కరస్పాండెంట్ బీజుజోసేఫ్ పర్యవేక్షించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షల అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధునిక విద్యావిధానానికి అనుగుణంగా విద్యార్థులనే తీర్చిదిద్దాలనే సంకల్పంతో మండలంలోనే మొట్టమొదటగా తమ పాఠశాలలో ఐఐటి, నీట్ పరీక్షల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి మెళకువలు నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బీనా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 15): బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ గ్రౌండ్‌లో సిరావి సమాజ్ స్పోర్ట్స్ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం జరగగా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చేయడంలో కీలకమని పేర్కొన్నారు. సమాన అవకాశాలు, జట్టు భావన, క్రమశిక్షణను పెంపొందించే వేదికగా ఇలాంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్




బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు విద్యార్థులచే ప్రతిజ్ఞ

★ కొత్తబ్రాహ్మణపల్లి రెయిన్‌బో స్కూల్, ఆర్కపల్లి జడ్‌పిహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించిన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): బాల్యవివాహాలతో కలిగే అనర్థాలపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో శనివారం మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి రెయిన్‌బో పాఠశాలతో పాటు మండల పరిధిలోని ఆర్కపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి బాల్య వివాహాల నిర్మూళనకు పాటుపడతామని విద్యార్థులచే ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండని పక్షంలోఎట్టి పరిస్థితుల్లోనూ వివాహాలు జరుపవద్దని, అట్టి వివాహాలలో పాల్గొనకుండ, వాటిని ప్రోత్సహించకుండ విద్యార్థులు, విద్యావంతులు, యువజన సంఘాలు కృషిచేయాలని సూచించారు..బాల్యవివాహాలు చట్టవిరుద్ధమైనవని, పిల్లల భవిష్యత్తును దెబ్బతీసేలా ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూపర్‌వైజర్ పద్మ విద్యార్థులకు సూచించారు. బాలికల విద్య, ఆరోగ్యం, స్వయం అభివృద్ధి కోసం తల్లిదండ్రులంతా కట్టుబడి ఉండాలని, బాల్యవివాహాల నిర్మూళన ప్రతి ఒక్కరి బాధ్యత అని సూపర్‌వైజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డికి పారిజాత నర్సింహారెడ్డి దంపతుల నివాళి



బాలాపూర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 15): బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి ఆకస్మిక మృతి చెందిన విషయం తెలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు శనివారం ఆయన నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ... ప్రజల సమస్యలను ఎల్లప్పుడూ ముందుండి పెంచిపోసిన ప్రజామిత్రుడు మన మధ్య లేకపోవడం తీవ్ర విచారకరమని తెలిపారు. ఇలాంటి ఆదర్శ నాయకుడి మరణం కాంగ్రెస్ కార్యకర్తలకు, స్థానిక ప్రజలకు పెద్ద లోటు అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఇతర కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం - నేదునూరు పాఠశాలలో అవగాహన కార్యక్రమం

కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 15): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రాజెక్ట్ సూపర్ వైజర్ అన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టంపై శనివారం శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నేదునూరు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించేది లేదని చట్టాలు చెపుతున్నాయని, వీటిని నియంత్రించేందుకు కఠినమైన నిబంధనను అమలులోకి వచ్చాయని ఆమె పేర్కొన్నారు. బాలికకు 18 ఎళ్లు, యువకుడికి 21 ఏళ్లు నిండి ఉండాలని తెలిపారు. బాల్యంలో వివాహాలు చేసుకోవడం వల్ల చిన్న వయస్సులో గర్భం దాల్చడంతో ప్రసవ సమయంలో తల్లి బిడ్డకు చాల ప్రమాదంతో పాటు పిల్లలు అనారోగ్యం బారిన పడతారని వివరించారు. చిన్న వయస్సులో పెళ్లి చేసుకోవడం వలన కుటుంబ వ్యవహారాలపై అవగాహన లేక కుటుంబ కలహాలు ఏర్పడి హింసకు దారి తీస్తుందని ఆమె అన్నారు. బాల్య వివాహాలు 2012 చట్టం ప్రకారం బాల్య వివాహాలు చేసుకుంటే 2 ఏళ్లు జైలు శిక్షపడుతుందని తెలిపారు. ఇలాంటి నేరాలకు ఏవరైనా పాల్పడితే 1098 నంబర్‌కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ టీచర్లు



సుమతి,భారతమ్మ, యశోధ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ, ఉపాధ్యాయులు గ్లోరి,గిరిజ, డాక్టర్ బషీర్, హాసునోద్దిన్, విద్యార్థులు పాల్గొన్నారు.